క్లుప్తంగా

భూసార పరీక్షలపై అవగాహన

కొల్లాపూర్ రూరల్: మండలంలోని మాచినేనిపల్లిలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రేవతి ఆధ్వర్యంలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూసార పరీక్ష సేకరణ, భూసార పరీక్షల లాభాల గురించి రైతులకు వివరించారు. ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు ఉపయోగించాలో భూ సార పరీక్షల ద్వారా తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో మన గ్రామోర్ ప్రతినిధులు నరేష్, రైతులు అలివేలమ్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



తాడూరు: మండలంలోని బలాన్‌పల్లి నుంచి పర్వతాయిపల్లి వెళ్లే రోడ్డు నిర్మాణానికి బుధవారం గ్రామస్తులు భూమి పూజ నిర్వహించారు. రోడ్డు ఎగుడుదిగుడుగా ఉండటంతో మట్టి రోడ్డు పనులు చేస్తునట్లు గ్రామానికి చెందిన జైపాల్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డిలు తెలిపారు. గ్రామస్తులు యాదయ్య, రామకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వధువు కుటుంబానికి ఆర్థికసాయం

తిమ్మాజిపేట: మండలంలోని చేగుంటలో వధువు కుటుంబ సభ్యులకు ఎంఎస్ఆర్ ట్రస్టు అధినేత మారేపల్లి సురేందర్‌రెడ్డి బుధవారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. వధువు కుటుంబసభ్యులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుండటంతో ట్రస్టు సభ్యుల ద్వారా పెళ్లి కూతురు కుటుంబానికి నగదు పంపించారు. కార్యక్రమంలో సభ్యులు గడ్డం చెన్నయ్య, గోసుల శ్రీశైలం, బాలకృష్ణారెడ్డి, భీమ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, స్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ..

కల్వకుర్తి రూరల్: పట్టణానికి చెందిన పేద విద్యార్థికి వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రూ.5000లు ఆర్థికసాయం అందజేశారు. బుధవారం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థికి నగదు అందించారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ఉపాధ్యక్షుడు జూలూరు రమేష్‌బాబు, అధ్యక్షుడు బాదం రాఘవేందర్, కార్యదర్శి కోటేశ్వర్, వైస్ గవర్నర్ కల్మచర్ల రమేష్, చిగుళ్ల పల్లి శ్రీధర్,గోపాల్, గంధం ప్రసాద్, నరసింహులు గుప్తా, అశోక్, శ్రీనివాస్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి

వెల్దండ: అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలని బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు బాలస్వామి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం వాటా రూ.1.50 లక్షలు ఇస్తుందని మిగిలిన రూ.3.50 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అనుకూలంగా ఉన్న వారికే ఇళ్లు మంజూరు చేస్తున్నారన్నారు. మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేపట్టి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన కోరారు.

ఎంపీఓగా లింగయ్య

అచ్చంపేట రూరల్: అచ్చంపేట మండల పంచాయతీ అధికారిగా బుధవారం లింగయ్య బాధ్యతలు చేపట్టారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీఓతో పాటు హౌసింగ్ ఇంజనీర్ నాగరాజును ఎంపీడీఓ మధుసూదన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. పూలబొకె ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

నాసిరకం విత్తనాలు విక్రయించొద్దు



కొల్లాపూర్: నాసిరకం ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ ఇన్‌చార్జ్ ఏడీఏ. చిన్న హుస్సేన్ యాదవ్ సీడ్స్, పెస్టిసైడ్స్, ఎరువుల డీలర్లకు సూచించారు. బుధవారం పట్టణంలోని రైతు వేదిక భవనంలో డివిజన్ పరిధిలోని డీలర్లతో ఆయన సమావేశం అయ్యారు. వానాకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను ఎమ్మార్పీ ధరల ప్రకారం విక్రయించాలన్నారు. స్టాక్ వివరాలను తప్పనిసరిగా స్టాక్‌బోర్డులో రోజువారీగా నమోదు చేయాలన్నారు. ఫర్టిలైజర్‌ను పీఏఎస్ ద్వారానే అమ్మాలన్నారు. సమావేశంలో ఏఓలు శిరీష, వికాస్, ఏఈఓ సూర్యతేజ ఉన్నారు.

భవనాలు అందుబాటులోకి వచ్చేనా?

- ఒక్కొక్క పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు



రాఘయపల్లిలో పూర్తయిన గ్రామ పంచాయతీ భవనం

వెల్దండ: మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్లు భవన నిర్మాణాలను పూర్తి చేసి దాదాపుగా 6 నెలలు గడుస్తోంది. ఇప్పటికి ప్రారంభానికి నోచుకోకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో మొత్తం 32 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీ భవనాలు లేని గ్రామాలకు ఎస్టీడీఎఫ్ పథకం కింద 11, ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 10 గ్రామ పంచాయతీలకు భవనాలను మంజూరు చేసింది. ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ. 20 లక్షలను ఖర్చు చేసి మోడల్ గ్రామ పంచాయతీలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మండలానికి మొత్తం రూ.4.20 కోట్లు నిధులను మంజూరు అయ్యాయి.

పంచాయతీ భవనాలు పూర్తి

ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరు చేసిన గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించారు. కంటోనిపల్లి, రాఘయపల్లి, పల్గుతండా, భర్కత్‌పల్లి, బండోనిపల్లి గ్రామాల్లో పంచాయతీ భవన నిర్మాణాలు పూర్తి అయ్యాయి. కాని ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. అదేవిధంగా గుండాల, లింగారెడ్డిపల్లి, చౌదర్‌పల్లి గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయి. పోషమ్మగడ్డతండా, తిమ్మినోనిపల్లి పనులు ప్రారంభం కాలేదు. అదే విధంగా ఎస్టీడీఎఫ్ పథకం కింద నారాయణపూర్‌తండా, గాన్‌గట్టుతండా, కేస్లీతండాలో పనులు దాదాపుగా పూర్తయ్యాయి. పంచాయతీ భవనాలను వినియోగంలోకి తీసుకురాకపోవడంతో రాత్రివేళల్లో పంచాయతీ భవనాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో నూతన భవనాలు నిరుపయోగంగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



నూతన పంచాయతీ భవనం నిర్మించినా అందుబాటులోకి రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రంలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ భవనం పూర్తి చేసి దాదాపుగా 6 నెలలు దాటింది.

–చెన్నయ్య, రాఘయపల్లి

పూర్తి చేయాలి



ఎస్టీడీఎఫ్ పథకం ద్వారా నూతన పంచాయతీ భవనం మంజూరైంది. భవన నిర్మాణానికి రూ.20లక్షల నిధులు మంజూరైన పనులను ప్రారంభించలేదు. పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. నూతన గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి అద్దె భవనంలో పాలన కొనసాగించారు.

–అమర్‌సింగ్, ఉబ్బలగట్టుతండా

వినియోగంలోకి తీసుకువస్తాం

మండలంలో మొత్తం 32 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. నూతనంగా ఏర్పాటైన 11 గిరిజన తండాలకు, 10 గ్రామాలకు భవనాలు మంజూరయ్యాయి. 6 గ్రామాల్లో పనులు పూర్తయ్యాయి. త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం. మరో 5 భవనాలు వివిధ దశలో ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజలకు వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం.

–సురేందర్‌రెడ్డి, పీఆర్‌ఏఈ, వెల్దండ

వైభవంగా ఆరాధనోత్సవాలు

తెలకపల్లి: మండలంలోని కారువంగ, కమ్మరెడ్డి గ్రామాల్లో పోతులూరి వీరబ్రహ్మంగారి ఆరాధనోత్సవాలు వైభవంగా కొనసాగాయి. స్వామి వారికి అభిషేకాలు, స్వామి ఉత్సవ ఊరేగింపు చేశారు. అఖండ భజన కొనసాగింది. సామూహిక కుంకుమార్చన సత్యనారాయణ స్వామిరథాలు అనంతరం అన్నదానం నిర్వహించారు.

ఘనంగా హోమం

వెల్దండ: మండల కేంద్రంలోని వీరబ్రహ్మంగారి దేవాలయంలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆరాధన నిర్వహించారు. బ్రహ్మంగారి విగ్రహాలకు అభిషేకం చేశారు. దంపతులు హోమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కృష్ణయ్య, శ్రీశైలం, శ్రీనివాసచారి, పురుషోత్తంచారి, అంజయ్యచారి, చెన్నయ్యచారి, మల్లేష్‌చారి, రామాచారి, జగన్‌చారి, పాండుచారి, రామకృష్ణచారి. శ్రీనివాసచారి, కృష్ణయ్యచారి, జంగాచారి, శేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 337వ ఆరాధన మహోత్సవం, ఆలయ రెండో వార్షికోత్సవం నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి, గాయిత్రీ, ఈశ్వరిమాత, సిద్ధయ్యస్వామి విగ్రహాలకు పుష్పార్చన, కుంకుమార్చన నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా కొనసాగింది. విశ్వబ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ సుదర్శనాచారి, స్వర్ణకార ప్రెసిడెంట్ శ్రీను, మాజీ ఎంపీటీసీ సుమలతశేషేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో పూజలు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు

ఘనంగా ప్రపంచ అథ్లెటిక్స్ డే వేడుకలు



కల్వకుర్తి రూరల్: మండలంలోని మార్చాలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి కిడ్స్ అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. వాక్ రిలే, ఫార్ములా వన్ రిలే, బ్రాడ్ జంప్ రిలే, లెమన్ అండ్ స్పూన్ రిలే తదితర విభాగాలలో పోటీలు ఏర్పాటు చేశారు. 250 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. 18 క్రీడాంశాలో పోటీలు కొనసాగుతున్నాయి. అంతకుముందు కల్వకుర్తి జైలు సూపరింటెండెంట్ కేశపాగ చంద్రశేఖర్ హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజేందర్ యాదవ్, కార్యదర్శి స్వాములు, అంజయ్య, పీఈటీ యాదయ్య, భీమయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం విక్రయించొద్దు

ఉప్పునుంతల: దళారులకు ధాన్యం విక్రయించొద్దని తహసీల్దార్ ప్రమీల అన్నారు. బుధవారం మండలంలోని వెల్టూరు, పెనిమిళ్ల, కొరటికల్, తాడూరు తదితర గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ సందర్శించారు. అకాల వర్షాలకు కేంద్రాల వద్దకు వచ్చిన ధాన్యం తడిసిపోయే అవకాశం ఉన్నందున ఆలస్యం చేయకుండ తూకాలు వేయించాలని సూచించారు. రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం



లింగాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరాన్ని బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంగమ్మ సందర్శించారు. విద్యతో పాటు కళలు, సృజనాత్మకత, జీవన నైపుణ్యాలు, క్రీడలు తదితర వాటిలో ఉన్న మెళుకువలు తెలుసుకోవడానికి ఇలాంటి ప్రత్యేక శిబిరాలు దోహదపడుతాయని ఆమె పేర్కొన్నారు. కోచ్‌లు అబ్దుల్లా, శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇద్దరికి గాయాలు

కొల్లాపూర్ రూరల్: మండలంలోని నార్లాపూర్‌లో ఇద్దరికి గాయాలైన ఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం ఆడెం లింగస్వామి, భానులు మామిడి తోటలో కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌తీగలకు తగలి విద్యుదాఘాతానికి గురై గాయాలయ్యాయి. చెట్టుపై నుంచి కింద పడడంతో లింగస్వామి, భానుకు కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. కొల్లాపూర్ సివిల్ ఆస్పత్రికి తరలించారు. భానుకు ఫిడ్స్ రావడంతో నాగర్‌కర్నూల్ ఆస్పత్రికి తరలించారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

వెల్దండ: క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని రాచూర్‌లో నిర్వహిస్తున్న ఆర్పీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. నాయకులు పర్వతాలుయాదవ్, నాగేష్, రాజు, పురన్‌చంద్, శ్రీనివాస్, నిరంజన్, క్రాంతి, రమేష్, రామార్జున్, వెంకటేష్, ప్రహ్లాద్, తదితరులు ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలుశిక్ష

నాగర్‌కర్నూల్ క్రైం: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ముగ్గురికి జైలు శిక్ష విధిస్తు న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ గోవర్ధన్ బుధవారం తెలిపారు. జిల్లా కేంద్రంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా తుమ్మలసూగురు గ్రామానికి చెందిన బాషమోని వెంకటయ్య, తూడుకుర్తికి చెందిన శేఖర్, ప్రకాశం జిల్లాకు చెందిన కృష్ణయ్యలు పట్టుబడటంతో కోర్టులో హాజరుపరిచారు. బుధవారం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కావ్య ముగ్గురికి మూడురోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

తాడూరు: మండల కేంద్రంలో రైతులకు సరిపడ వరిధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కాశన్న డిమాండ్ చేశారు. బుధవారం రైతులు ఆరబోసిన వరిధాన్యాన్ని ఆయన పరిశీలించారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటస్వామి, బాలస్వామి, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా కేంద్రంలో ఐదు రోజుల పాటు జరిగే దివ్యాంగుల సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కోటేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12న శారీరక వికలాంగులు, 13న వినికిడి లోపం ఉన్నవారు,14న మానసిక వికలాంగులు, 15న కంటి చూపు లోపం ఉన్న వారికి పరీక్షలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి

తెలకపల్లి: ఈ నెల 20న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆర్.శ్రీనివాసులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్, సీఐటీయూ నాయకులు విజయ్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేసు నమోదు

వెల్దండ: మండలంలోని చిన్నతండాకు చెందిన ఇస్లావత్ బుజ్జి, ఆమె కుమార్తె నందినిపై మంగళవారం అదే తండాకు చెందిన ఇస్లావత్ గోపి, ఇస్లావత్ అఖిల్, రాత్లావత్ శ్రీను, రాత్లావత్ నవీన్‌లు దాడి చేశారు. బుధవారం బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కురుమూర్తి పేర్కొన్నారు.

‘రాజీవ్ యువ వికాసం’ ఇంటర్వ్యూలు

తెలకపల్లి: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. మండల కాంప్లెక్స్ మీటింగ్ హాల్‌లో ఉదయం 10.30 గంటల నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. సంబంధిత ధ్రువపత్రాలతో రావాలని కోరారు.

ఉప్పునుంతల: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మొదటి రోజు మైనారిటీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు 46 మంది మైనారిటీ అభ్యర్థులు హాజరయ్యారు. ఎంపీడీఓ మోహన్‌లాల్, ఎంపీఓ నారాయణ, ఆయా బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, బ్యాంకు మేనేజర్లు అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ఏపీఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్, యూనియన్ బ్యాంకు మేనేజర్ నరేష్‌యాదవ్‌లు దరఖాస్తులను పరిశీలించారు. ఎంపీఓ మల్లేష్, జూనియర్ అసిస్టెంట్ రవివర్మ, గురుబ్రహ్మం, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

13న మున్సిపల్ కార్యాలయంలో..

నాగర్‌కర్నూల్: రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 13న ఉదయం 10.30 గంటలకు నాగర్ కర్నూల్ పురపాలక సంఘ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తిమ్మాజిపేట: మండలంలోని యూనియన్ బ్యాంకు పరిధిలోని గొరిట, చేగుంట, గుమ్మకొండ, అప్పాజిపల్లి, ఎదిరేపల్లి, లక్ష్మన్‌నాయక్ తండా, బాజీపూర్ గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తుదారుల సర్టిఫికెట్లను పరిశీలించారు.

కనుల పండువగా శివపార్వతుల కల్యాణం

తాడూరు: మండల కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రుద్ర శతచండీ కార్యక్రమంలో భాగంగా మూడోరోజు శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. చివరిరోజు గణపతి ప్రార్థన, గురువందనం, యాగశాల ప్రదర్శన అమ్మవారికి అభిషేకం చండీహోమం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.

హాజరైన ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

శివపార్వతుల కల్యాణోత్సవంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో అనురూప్‌శర్మ, రమ్యకృష్ణశర్మ, సుదాంశ్‌శర్మ, హనుమంత్‌శర్మ పాల్గొన్నారు.



కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

సైబర్ నేరాలపై అవగాహన

వెల్దండ: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో బుధవారం ఎస్ఐ కురుమూర్తి సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వందేమాతరం ఫౌండేషన్ శృతిలయ కల్చరల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ఎస్ఐ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలన్నారు. కొత్త వ్యక్తులకు ఆధార్ కార్డు, ఫోన్‌నంబర్ ఓటీపీలు, బ్యాంక్ ఖాతాల వివరాలను చెప్పొద్దన్నారు. కొత్త యాప్‌లో లాగిన్ కావొద్దన్నారు. వేసవి శిక్షకులు శ్రీరామ్, మల్లేష్, శ్రీకళ, రవళి, పావని, ప్రేమలత, మహేశ్వరి, పోలీస్ సిబ్బంది చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

అందాల పోటీలు రద్దు చేయాలి



నాగర్‌కర్నూల్ రూరల్: అందాల పోటీలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తాయని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జిల్లా కార్యదర్శి కందికొండ గీత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. హైదరాబాద్‌లో నిర్వహించే మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మధు, శోభ, లక్ష్మి ,వెంకటమ్మ, లక్ష్మమ్మ అలివేల, శివరాం, మల్లికార్జున్, సుబాష్, కుర్మయ్య, సుల్తాన్ తదితరుల పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే చర్యలు



లింగాల: బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహించినా బడి ఈడు పిల్లలను బాలకార్మికులుగా పనులలో పెట్టుకున్న చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడ్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని సూరాపూర్‌లో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను బడికి వెళ్లేలా తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. పిల్లలను ఇతర ప్రాంతాలకు తరలించడం, వ్యవసాయ పొలాల్లో, వ్యాపార సంస్థలలో పనులు చేయించుకుంటే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ అన్నారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిఎ సలీమ్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, పంచాయతీ కార్యదర్శి లలిత తదితరులు పాల్గొన్నారు.

భూ భారతితో సమస్యలు పరిష్కారం



పెంట్లవెల్లి: భూభారతి చట్టంలో భాగంగా మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేశారు. ఇందులో భాగంగా రెండు రోజులుగా మండలంలోని మంచాలకట్ట, జటప్రోల్ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయసింహ మాట్లాడుతూ భూ భారతిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ పర్యవేక్షించారు.

రేపు రక్తదాన శిబిరం

నాగర్‌కర్నూల్ క్రైం: అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఈనెల 9న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.రఘు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి ఏ.రోహిత్ సెల్: 9160120821, ప్రభుత్వ ఆస్పత్రి హెల్ప్ డెస్క్ ఇన్‌చార్జ్ టి.యాదగిరి సెల్: 9014932408 లలో సంప్రదించాలని కోరారు.

ప్రతి రైతుకు ఐడీ కార్డు

చారకొండ: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతు గుర్తింపు సంఖ్య(ఫార్మర్ రిజిస్టర్) నమోదును మండలంలోని చంద్రాయన్‌పల్లిలో బుధవారం ఏఓ తనూజరాజ్, ఏఈఓ మహేశ్వరిలు నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఓ తనూజరాజ్ మాట్లాడుతూ రైతు సంబంధిత అధార్ కార్డు, రైతు పాసు పుస్తకం, సంబంధిత ఫోన్ ఓటీపీతో రైతు గుర్తింపు సంఖ్య నమోదు పూర్తి అవుతుందన్నారు. వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పని సరి

లింగాల: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాల వలన లబ్ధి పొందుటకు రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారి భరత్‌కుమార్ కోరారు. బుధవారం మండలంలోని మాడాపూర్‌లో ఫార్మర్ రిజిస్ట్రీకి సంబంధించి రైతుల ఫొటోలను సేకరించి ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం 14 నెంబర్ల విశిష్ట సంఖ్య యూనిక్ కోడ్ కేటాయిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

రెతులకు అవగాహన

అచ్చంపేట రూరల్: మండలంలోని ఐనోల్ గ్రామంలో బుధవారం వ్యవసాయాధికారులు ఫార్మర్ రిజిస్ట్రీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ కృష్ణయ్య మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 14 నంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్‌ని కేటాయించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాడానికి నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు విజయకుమార్, ప్రియ, రైతులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

కల్వకుర్తి రూరల్: మండలంలోని తాండ్ర, సుద్దకల్ గ్రామాల్లో రైతుల ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు బుధవారం ఆయా గ్రామాలను సందర్శించారు. అభ్యుదయ రైతులతో ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రవేత్తలు, విద్యార్థులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ త్రివేణి మాట్లాడుతూ అధిక రసాయనిక ఎరువులు ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. సేంద్రియ ఎరువులతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందవచ్చన్నారు. వ్యవసాయ శాఖ పీహెచ్‌డీ విద్యార్థి సుందర్, వెటర్నరీ అధికారి, పంచాయతీ అధికారి, వ్యవసాయ శాఖ అధికారి, కాయితీ విజయ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వాసవీమాత జయంతి



కల్వకుర్తి అమ్మవారికి డోలారోహణం నిర్వహిస్తున్న భక్తులు

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని వాసజీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం వాసవీమాత జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున హనుమాన్ చాలీసా, భగవద్గీత పారాయణం పఠించారు. అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమార్చనలు, అమ్మవారి డోలారోహణం కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఆలయ ట్రస్టు చైర్మన్ జూలూరు రమేష్ బాబు అన్నదానం చేశారు. వాసవి క్లబ్, ఆర్యవైశ్య పట్టణ మండల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

చారకొండ: ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన వాసవీ మాత జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీమాతకు ప్రత్యేక పూజలు చేసి, ప్రసాద వితరణ చేశారు. దేవాలయంలో అన్నదానం శారు. కార్యక్రమంలో అనిత, విజయలక్ష్మి, నర్మద, నిర్మల, గీతా, వైష్ణవి, వనజ, దివ్య, శ్వేత, సంధ్య, పావని, జ్యోతి, శివలీల, శోభ తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీ మాతా జయంతి సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం చేశారు.గీతారాణి, కవిత లక్ష్మి, అరుణ, పుష్పలిల, జ్యోతి పురోహితుడు, ప్రవీణ్ కుమార్ శర్మ పాల్గొన్నారు.